# సంగారెడ్డి బైపాస్ రోడ్ లో 5చోట్ల జంక్షన్ ఏర్పాటు


## బైపాస్ రోడ్ సర్కిల్ జంక్షన్ లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి.






**12 ఏప్రిల్ తెలుగు జ్యోతి దినపత్రిక సంగారెడ్డి ప్రతినిధి.**
జంక్షన్లో ఆకర్షనీయంగా ప్రజలకు హాల్లాదాన్ని పెంచేలా తీర్చిదిద్దండి. ఐబి జంక్షన్, ఆర్డీఓ క్యాంప్ ఆఫీస్, సర్కిల్ జంక్షన్ లో పర్యటించి హెచ్ఎండిఏ అధికారులకు సూచనలు చేసిన మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి. సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్డు విస్తరణ పనులు వేగవంతం అవుతున్నాయి. రూపాయలు 13 కోట్లతో చేపడుతున్న బైపాస్ రోడ్ లో 5 చోట్ల జంక్షన్లు ఏర్పాటు చేయాలని హెచ్ఎండిఏ అధికారులకు సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సూచించారు. ఈ నేపథ్యంలో ఐబీ గెస్ట్ హౌస్ మొదలుకొని బసవేశ్వర చౌక్ వరకు ఐదు చోట్ల జంక్షన్ లో ఏర్పాటు కానున్నాయి. హెచ్ఎండిఏ అధికారులతో కలిసి జంక్షన్ లు ఏర్పాటయ్యే ఐబి చౌరస్తా ఆర్డీవో క్యాంప్ ఆఫీస్ చౌరస్తాను. పరిశీలించారు. జంక్షన్లో ఏ విధంగా ఏర్పాటు చేయాలి జంక్షన్ లలో సుందరీ కరణ పనులు ఎలా చేయాలి జంక్షన్ల సుందరీకరణ పనులు చేయాలని జంక్షన్ లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని హెచ్ఎండిఏ అధికారులకు సూచించారు ప్రజలకు అల్హాదాన్ని పెంచేలా జంక్షన్లు డిజైన్లు ఉండాలని కన్సల్టెన్సీ ప్రతినిధులను ఆదేశించారు. జంక్షన్లో ఏర్పాటు విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్కు ఇబ్బందులు కలగకుండా చూడాలని హెచ్ఎండి అధికారులకు సూచించారు. రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయాలని సాధ్యమైనంత త్వరలో పనులు పూర్తి కావాలని అధికారులకు జగ్గారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, నాయకులు కూన సంతోష్, నాయకులు కిరణ్ గౌడ్, హెచ్ఎండి ఇంజనీర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన దేవాలయం నిర్మాణానికి సంపూర్ణ సహకారం







**తెలుగుజ్యోతి న్యూస్ అమీన్పూర్ ఏప్రిల్ 12**
ఆలయాలు మనసుకు శాంతి, ఆత్మకు ఆహ్లాదం, జీవనానికి దారి చూపే ప్రదేశాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని నవ్య రోడ్డులో శ్రీ అష్టలక్ష్మి సమేత శ్రీమన్నారాయణ ఆలయ నిర్మాణ పనులకు ఆదివారం ఉదయం వేద పండితుల సమక్షంలో నిర్వహించిన భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయాలు మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. నూతన దేవాలయం నిర్మాణానికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, సీనియర్ నాయకులు గోపాల్, ఉపేందర్ రెడ్డి, బాలరాజు, తల్లారి రాములు, దాసు యాదవ్, తుమ్మల ప్రతాప్ రెడ్డి,యువ నాయకులు రుశ్వంత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భీమ్ దీక్ష ముగింపు సభ తేదీ 13 ,04. 2026 నా పటాన్చెరు ఇంద్రేశంలో కలదు





**12 ఏప్రిల్ జ్యోతి దినపత్రిక సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.**
సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు. 4.00.జూఎ. కు భీమ్ దీక్ష ముగింపు సభ పటాన్చెరు ఇంద్రేశం దగ్గర ఠాకూర్ శాంతాబాయి స్పోర్ట్స్ క్రికెట్ అకాడమీలో ముగింపు సభ ఉన్నది . ఈ విషయాన్ని స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు బిబిపేట్ రాజు తెలుగు జ్యోతి దినపత్రిక రిపోర్టర్ తో మాట్లాడుతూ తెలియజేశారు.బి రాజు మాట్లాడుతూ సంగారెడ్డి లోనీ అన్ని నియోజకవర్గాల స్వేరోస్ మరియు వివిధ ప్రజాసంఘాల నాయకులు, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల స్వేరోస్ ప్రతినిధులు ప్రతి ఒక్కరు పాల్గొని ప్రోగ్రాం విజయవంతం చేయాలని స్వేరోస్ నెట్వర్క్ సంగారెడ్డి జిల్లా కమిటీ తరపున అందరిని ఆహ్వానిస్తామని తెలియజేశారు. దయచేసి మా ఆహ్వానాన్ని మన్నించి హాజరు కావాలని ప్రేమపూర్వకంగా విన్నవిస్తున్నాం. చీఫ్ గెస్ట్ డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ స్వేరో వస్తున్నారు కాబట్టి దయచేసి రావాలని విజ్ఞప్తి చేస్తున్నాం. బి రాజు జిల్లా అధ్యక్షులు వారితోపాటు, సి హెచ్ వెంకయ్య స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర చీఫ్ కన్వీనర్ దుర్గయ్య, స్వేరోస్ జనరల్ సెక్రెటరీ డి ప్రకాష్, ప్రోగ్రాం కన్వీనర్ సత్యనారాయణ, పటాన్చెరు ఇంచార్జ్ రాములు, వినోద్, తదితరులు మాట్లాడుతూ రేపు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారు కాబట్టి తమరు ఇట్టి సమావేశానికి రావాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ ఉన్నాం అని తెలియజేశారు.

# ప్రాథమిక సౌకర్యాలు లేని ఫంక్షన్ హాల్లో పెళ్లిళ్లు ఎలా...?

**పేద ప్రజల కోసం నిర్మించిన పాపిరెడ్డి కాలనీ ఫంక్షన్ హాల్ దుస్థితిపై బీఆర్ఎస్ నాయకుల తీవ్ర ఆగ్రహం**

**ప్రజలతో ఆటలాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**పైపై శుభ్రత పనులతో మోసం చేస్తున్నారని ఆరోపణలు**

**తక్షణ మరమ్మతులు చేయకపోతే ఆందోళనలు చేస్తామన్న హెచ్చరిక**

**బిఆర్ఎస్ నాయకులు మారబోయిన రవి యాదవ్ డిమాండ్**










**తెలుగుజ్యోతి,శేరిలింగంపల్లి, ఏప్రిల్ 12:**
శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పాపిరెడ్డి కాలనీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ దుస్థితిపై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రోజు బీఆర్ఎస్ నాయకుడు మరబోయిన రవి యాదవ్ , పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి హాల్‌ను పరిశీలించారు.

**కేసీఆర్ కాలంలో నిర్మాణం – ఇప్పుడు నిర్లక్ష్యం**

కేసీఆర్ ప్రభుత్వ కాలంలో ప్రజల సౌకర్యార్థం నిర్మించిన ఈ ఫంక్షన్ హాల్ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో పూర్తిగా పాడైపోయిందని ఆరోపించారు. ప్రజల కోసం నిర్మించిన హాల్‌ను ఈ స్థితికి తీసుకురావడం ప్రభుత్వ వైఫల్యమని విమర్శించారు.

**డిమాండ్లు పట్టించుకోని ప్రభుత్వం**

గత కొంతకాలంగా హాల్‌ను శుభ్రపరచి ప్రజల వినియోగానికి అనుకూలంగా మార్చాలని రవి యాదవ్ డిమాండ్ చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం స్పందించలేదని తెలిపారు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే పైపై శుభ్రత పనులు మాత్రమే చేసి హాల్ సిద్ధమైందని ప్రకటించడం ప్రజలను మోసం చేయడమేనని పేర్కొన్నారు.

**హాల్‌లో నెలకొన్న ప్రధాన సమస్యలు:**

విద్యుత్ సరఫరా పూర్తిగా లేకపోవడం
స్విచ్‌బోర్డులు పనిచేయకపోవడం
ఫ్యాన్లు లేకపోవడం
ఫాల్స్ సీలింగ్ దెబ్బతినడం
నీటి సరఫరా లేకపోవడం
కిచెన్ పాడైపోవడం
బాత్‌రూములు అస్వచ్ఛంగా ఉండడం, దుర్వాసన రావడం

పెళ్లిళ్లకు అనుకూలమా?

ఇలాంటి దుస్థితిలో ఉన్న హాల్‌ను చూపిస్తూ "ఇప్పుడు పెళ్లిళ్లు చేసుకోవచ్చు" అని ఎమ్మెల్యే చెప్పడం ఎంతవరకు సమంజసం అని రవి యాదవ్ ప్రశ్నించారు. ఇదే పరిస్థితిలో ఒక పెళ్లి కార్యక్రమం నిర్వహించడం ప్రజలపై అన్యాయం కాదా అని ఆవేదన వ్యక్తం చేశారు.

**బీఆర్ఎస్ తీవ్ర హెచ్చరిక**

ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ,"ప్రజల సౌకర్యాల కోసం నిర్మించిన హాల్‌ను ఈ స్థాయికి తీసుకురావడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం. ప్రజల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే" అని మండిపడ్డారు.

**తక్షణ చర్యలు తీసుకోవాలి**

హాల్‌లో వెంటనే విద్యుత్తు, నీటి సరఫరా, వంటగది పరికరాలు, సమగ్ర మరమ్మతులు, పారిశుధ్య చర్యలు, కాపలాదారు వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ తరఫున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.


# అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా గుమ్మడిదలలో జయంతోత్సవాలుబిరక్తదాన శిబిరం



**12 ఏప్రిల్ తెలుగు జ్యోతి దినపత్రిక ప్రతినిధి**
గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో ఈ నెల 14 న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతోత్సవాలు జరుగుతాయి మరియు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు సంఘ అధ్యక్షులు రవి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ,సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డిరెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు ఈ మేరకు జయంతి ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. కావున ఈ కార్యక్రమంలో యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరినారు.ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి ,సంఘం సభ్యులు డప్పు శ్రీనివాస్, కొత్తపల్లి రమేష్, తుంకి రాజు తుడుంరాజు ,ఏ లింగం తదితరులు పాల్గొన్నారు

# అమీన్పూర్: కొనసాగుతున్న హైడ్రా కూల్చివేతలు

**తెలుగుజ్యోతి న్యూస్ అమీన్పూర్ ఏప్రిల్ 12**
పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మండలంలో హైడ్రా యంత్రాంగం వరుసగా రెండో రోజూ కూల్చివేతలు కొనసాగిస్తోంది. ఆదివారం కిష్టారెడ్డిపేట శివారులో అక్రమ కట్టడాలను అధికారులు నేలమట్టం చేస్తున్నారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారుల సమక్షంలో భారీ పోలీస్ బందోబస్తు మధ్య ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంటున్నారు. ఈ భారీ ఆపరేషన్తో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.



# దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**12 ఏప్రిల్ తెలుగు జ్యోతి దినపత్రిక సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.**
సంగారెడ్డి జిల్లా, సదాశివపేట పట్టణంలోని సంగమేశ్వర మందిరంలో దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి శాసనసభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఆలయ కమిటీ పూజారి మరియు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారిని సాదరంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. పూజా కార్యక్రమంలో చింతా సాయినాథ్ బి ఆర్ ఎస్ రాష్ట్ర యువనాయకులు పాల్గొన్నారు. వారితోపాటు ఆకుల శివ, శంకర్రావు పంతులు, సుబ్రహ్మణ్యం, కటకం కిరణ్ ఈ పూజా కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

